సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవసహాయం

ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్లు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 28 : ప్రజావాణి ద్వారా ప్రతి సోమవారం వస్తున్న ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవసహాయం, సంబంధిత అధికారులు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌కు 80 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలో వివిధ సమస్యలపై ఆయా ప్రాం తాల ప్రజలు చేసుకుంటున్న దరఖాస్తులకు వెనువెంటనే పరిష్కార మార్గం చూపాలన్నారు. జిల్లాలో ప్రజావాణికి అధికమొత్తం లో ధరణి సమస్యలపై ఫిర్యాదులు అందుతున్నాయని, కావున అధికారులు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సమావేశంలో ఏవో చంద్రశేఖర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ప్రజావాణికి పది ఫిర్యాదులు



ఫిర్యాదు దారురాలితో మాట్లాడుతున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 28: జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి పది ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పరిష్కారానికై ఆయా ప్రాంతాల పోలీస్ అధికారులకు ఆదేశించారు. న్యాయం చేయాలంటూ రెండు ఫిర్యాదులు, భూమి పంచాయితీకి సంబంధించి ఎనిమిది ఫిర్యాదులు అందాయి.

ఇంట్లోకి చొరబడ్డ నాగుపాము

నాగుపామును పట్టుకొంటున్న సుమన్

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 28 : అచ్చంపేట పట్టణంలోని ఓ ఇంట్లోకి నాగుపాము చొరబడిన ఘటన సోమవారం చోటు చేసుకున్నది. పట్టణంలోని జూబ్లీనగర్‌లోని ఓ ఇంట్లోకి నాగుపాము చొరబడడంతో అటవీ అధికారులు రోహిత్ గోపిడి, మన్ననూర్ రేంజర్ రవికుమార్ సహకారంతో ఆ పాముకు ఎలాంటి హాని జరగకుండా అడవిలో వదిలిపెట్టడం జరిగిందని అమ్రాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సుమన్ తెలిపారు. ఏ సందర్భంలో అయిన ఇలాంటి సన్నివేశం ఏర్పడితే ఫోన్‌నం. 8074322775కు సమాచారం అందిస్తే వాటిని సురక్షితంగా అడవిలో వదిలిపెట్టడం జరుగుతుందని అటవీ అధికారులు తెలిపారు.

చీడపీడల నివారణకు రైతులు సన్నద్ధం

బిజీగా పంపుమెకానిక్ షాపులు

పంప రిపేరుకోసం నిరీక్షిస్తున్న రైతన్నలు

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 28 : రైతులు తమ పంటసేలలో చీడపీడల నివారణకు, పంటల సస్యరక్షణకు సన్నద్ధమవుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు చీడపీడలు అధికంగా చేరడంతో వాటిని నిర్మూలించడానికి రైతులు పురుగుల మందులను పిచికారీ చేయడానికి అవసరమైన స్ప్రే పంపులు సంబంధిత మెకానిక్ షాపులకు చేరుకోవడంతో రైతులతో సందడిగా మారాయి. అచ్చంపేటలోలో దవాఖాన ఎదురుగా ఓ దుకాణంలో మెకానిక్ వద్ద స్ప్రే పంపుల మరమ్మతుల కోసం రైతులు నిరీక్షించడంతో 'నమస్తే తెలంగాణ'కు కంటపడడంతో క్లిక్ మనిపించింది.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Bijinepally Village కి చెందిన Sunkari Naga Mallesh Goud S/o Gopal Goud, aged 39 years, Occ: Business, R/o H.No.6-11, Ayodyanagar Colony, Bijinepally Village and Mandal, Nagarkurnool Dist.,- **Applicant / Borrower,** Sunkari Jayaprada W/o Sunkari Naga Mallesh Goud, aged 37 years, Occ: House hold, R/o H.No.6-11, Ayodyanagar Colony, Bijinepally Village and Mandal, Nagarkurnool Dist., **Co.Applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లవేరవు.

ఆస్తి వివరాలు: All that the part and parcel of house No.6-65, extent 146 Sq. yards, RCC roof plinth area 864 Sq.fts., situated at Bijinepally Village & Mandal, Nagarkurnool Dist.

హద్దులు : East : 12 ft. road, **West:** House of Kappeta Narayana Goud, **North:** 15 ft. road, **South:** House of S. Bagavanthu Goud.

K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

నూనెగింజల పంటలు సాగు చేయాలి

బిజినేపల్లి, అక్టోబర్ 28 : నూనె గింజల పంటలను ప్రతి రైతు సాగు చేసి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పొందాలని కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పాలెంలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో ఖానాపూర్, వసంతాపూర్, యత్మతాపూర్, నల్లవెల్లి, పర్వతాపూర్ గ్రామాల రైతులకు వేరుశనగలో సామూహిక ప్రదర్శన క్షేత్రాలపై రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద 40 ఎకరాల్లో వేరుశనగ పంటను సాగు చేయడం కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించమన్నారు. పంటల్లో ఉపయోగించడానికి అవసరమైన కలుపు మందులు, క్రిమిసంహారక మందుల గురించి వివరించారు. అనంతరం రైతులకు క్రిమిసంహారక మందులను అందజేశారు. కార్యక్రమంలో రాజశేఖర్, రామకృష్ణ, శైల, రైతులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 8008345353.

MBNR-NT-98842

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

పక్కాగా కులగణన సర్వేను చేపట్టాలి

- జిల్లా వ్యాప్తంగా 1,721 బ్లాకులు ఏర్పాటు
- కలెక్టర్ సంతోష్

జిల్లా అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 28 : పారదర్శకంగా కులగణన సర్వే నిర్వహించాలని కలెక్టర్ సంతోష్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా 1,721 బ్లాకులు ఏర్పాటు, చేయడం జరిగిందని, 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ నియమించినట్లు పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ దేవసహాయం సంబంధిత శాఖాధికారులతో కులగణన చేపట్టేందుకు ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కులగణన ప్రక్రియను జిల్లాలో అత్యంత పారదర్శకంగా సజావుగా నిర్వహించేందుకు అధికారులు సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందు కోసం జిల్లాలోని మండస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. సమావేశంలో డీఆర్‌డీఏ చిన్న ఓబులేసు, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఒకమొక్క నాటాలి

పుట్టినరోజు సందర్భంగా ప్రతిఒక్కరూ ఒక మొక్కను నాటి పెంచాలని కలెక్టర్ సంతోష్ సూచించారు. సోమవారం తన జన్మదిన సందర్భంగా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మొక్కలు నాటి నీళ్లుపోశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతివ్యక్తి తన పుట్టిన రోజున కచ్చితంగా కొన్నిమొక్కలు నాటడం అలవాటుగా పెట్టుకోవాలని శుభాకాంక్షలు తెలుపడానికి వచ్చిన అధికారులకు సూచించారు. నాటిన మొక్కలు ఒక తీపి గుర్తుగా ఉండడమే కాకుండా మొక్కలు తిరిగి మనకుమంచి గాలిని, పండ్లను, పరిసరాల కు అం దాన్ని ఇస్తాయన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవసహాయం, జిల్లాస్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాజట్టుకు కల్వకుర్తి వాసి ఎంపిక

జశ్వంత్

కల్వకుర్తి, అక్టోబర్ 28 : నవంబర్ 4వతేదీ నుంచి నిర్వహించే తెలంగాణ ఉమ్మడి జిల్లాల అండర్23 క్రికెట్ మహబూబ్‌నగర్ జట్టుకు కల్వకుర్తి క్రీడాకారుడు ఎంపికయ్యాడు. కల్వకుర్తి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న జశ్వంత్ జిల్లా జట్టుకు ఎంపిక కావడంపై కల్వకుర్తి క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు మాధవరెడ్డి, కిషోర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

ముదిరాజ్‌లు అభివృద్ధి చెందాలి

వెల్దండ, అక్టోబర్ 28 : ప్రభుత్వం పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వెంకటయ్య అన్నారు. సోమవారం మండలంలోని కొట్ర, చెర్కూర్, వెల్దండ గ్రామాల్లోని చెరువుల్లో ప్రభుత్వం అందించిన చేపపిల్లలను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని వదిలారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ వెంకటయ్య , మండల అధ్యక్షుడు మల్లేశ్, ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

వెల్దండ, అక్టోబర్ 28 : మండలంలోని అజిలాపూర్ గ్రామంలో బండ రాములు, నేలపల్లి జంగమ్మ అనే వ్యక్తులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామానికి చెందిన మల్లికార్జున భక్త బృందం సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బండరాములు కుటుంబానికి రూ.8 వేలు, జంగమ్మ కుటుంబానికి రూ.8వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు శేఖర్, మల్లయ్య, ఆర్కెగౌడ్ ఉన్నారు.

సీపీఎం మండల కార్యదర్శిగా బాలస్వామి ఎంపిక

వంగూరు, అక్టోబర్ 28 : సీపీఎం వంగూరు, చారకొండ ఏరియా ఆరో మహాసభలు మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ మహాసభలో మండల సీపీఎం కార్యదర్శిగా బాలస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సోమవారం ఓ ప్ర కటనలో ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలతో కలిసి ప్రభుత్వంపై ఉద్యమాలు తీవ్రతరం చేస్తామన్నారు.

నైపుణ్యాన్ని వెలికితీయాలి

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 28 : విద్యార్థులలో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో బషీర్‌అహ్మద్ అన్నారు. సోమవారం మండలంలోని అంబట్‌పల్లి, కేసీతండా ప్రాథమిక పాఠశాలలను తనిఖీ నిర్వహించారు.

బస్సుసౌకర్యం కల్పించాలి

బల్మూర్, అక్టోబర్ 28 : మండలంలోని చెంచుగూడెంకు అచ్చంపేట డిపోకు చెందిన బస్సుసౌకర్యం కల్పించాలని గూడెం గిరిజనులు రాజు, శివ, మశన్న, మల్లేశ్వరి, గౌరీలు తదితర సోమవారం కోరారు. గ్రామంలో నుంచి దూర ప్రాంతాలకు వెళ్లాలంటే ప్రైవేట్ ఆటోలో ప్రయాణం చేస్తున్నామన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా గూడెంకు ప్రభుత్వం బస్సుసౌకర్యాలను కల్పించాలని కోరా రు.

ఘనంగా గ్యార్వీ వేడుకలు

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 28: మండలంలోని యాపట్ల గ్రామంలో సోమవారం ప్రజలు గ్యార్మీ వేడుకలను ఘనంగా జరపుకొన్నారు.సుభాన్‌దర్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో మజీద్, నిరంజన్, ఆదిక్, బషీర్, సలీం, ఖాజా, ఖాసీం ఉన్నారు.

మాల నేతలను విమర్శించడం తగదు

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 28 : మాలమహానాడు ఉద్యమ నేతలను విమర్శించడం తగదని మాలమహానాడు రాష్ట్ర నాయకుడు కుంద మల్లి ఖార్జున్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

మల్లన్నకు ప్రత్యేక పూజలు

శ్రీశైలం అక్టోబర్ 28: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్లకు సోమవార ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. యాత్రికులతో క్షేత్ర పురవీధులు సందడిగా మరాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని స్వామిఅమ్మవార్లకు జరిపే నిత్య ఆర్జిత సేవలు యదాతథంగా కొనసాగిస్తున్నట్లు ఈవో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

స్వామిఅమ్మవార్లకు సహస్రదీపార్చన

మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన సోమవారం ప్రదోషకాలంలో లోకకళ్యాణాన్ని కాంక్షిస్తూ దీపాలంకరణసేవ నిర్వహించారు. ప్రధాన ఆలయ ప్రాకారంలో కుడివైపున ఉన్న పురాతన దీపాలంకరణ మండపంలో ఈవో ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లను ఊయలలో పఠించారు.

పెండింగ్ బిల్లులను చెల్లించాలి

కల్వకుర్తిలో తాసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న తపస్ సంఘం నాయకులు

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 28 : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను వెం టనే చెల్లించాలని తెలంగాణ ఉపాధ్యాయ సంఘం మండలాధ్యక్షుడు సతీశ్‌కుమార్ అన్నారు. ధర్మాగ్రహ దీక్షలు భాగంగా మండలశాఖ ఆధ్వర్యంలో తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ పాండూనాయక్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఉపాధ్యాయ, ఉద్యోగులకు నాలుగు పెండింగ్ డీఏ లు చెల్లించాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, రఘునాథ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కల్వకుర్తి, అక్టోబర్ 28 : ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన 4 డీఏలు, ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని, పీఆర్‌సీ కమిటీ రిపోర్టులను తెప్పించుకుని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తపస్ సంఘం ఆధ్వర్యంలో కల్వకుర్తి తాసీల్దార్ ఇబ్రహీంకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో తపస్ సంఘం నాయకులు నర్సిరెడ్డి, వీవీబీ రెడ్డి, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

నాలుగు డీఏలు వెంటనే ఇవ్వాలి

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 28 : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బల్మూర్ తాసీల్దార్ శ్రీకాంత్‌కు సోమవారం ధర్మాగ్రహ దీక్షలో భాగంగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తపస్ మండల అధ్యక్షుడు రమేశ్‌రాథోడ్ మాట్లాడారు.కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి సతీశ్‌కుమార్, పెంట్యానాయక్, జిల్లా బాధ్యుడు అరవింద్‌రావు, రాంగోపాల్, రమేశ్, లింగస్వామి, నిర్మల, నానకమ్మ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి

- డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి

చారకొండ, అక్టోబర్ 28 : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం, సింగిల్‌విండో చైర్మన్ జెల్ల గురవయ్యగౌడ్ అధ్యక్షతన నూతనంగా 38లక్షల వ్యయంతో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంను, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్ బాలాజీసింగ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్షక మిత్ర ద్వారా రూ.10లక్షల వరకు అందజేస్తున్న రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్లు భూపాల్‌రావు, వెంకటేశ్, రంగాపూర్, మాడ్గుల సింగిల్ విండోచైర్మన్లు సురేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, డీసీసీబీ సీఈవో పురశోత్తంరావు, మేనేజర్ రఘునాథ్‌రావు, డీజీఎం రమేశ్, వైస్‌చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ వెంకట్‌గౌడ్, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్యయాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్‌రాంగౌడ్, మాజీ ఎంపీటీసీలు లక్ష్మణ్, నర్సింహారెడ్డి, సీఈవో వెంకటయ్య, భీమయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాటమయ్య కిట్లను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యేలు నారాయణరెడ్డి, రాజేశ్‌రెడ్డి

కాటమయ్య కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యేలు నారాయణరెడ్డి, రాజేశ్‌రెడ్డి

కల్వకుర్తి, అక్టోబర్ 28 : గీత కార్మికులను ప్రమాదాలను రక్షించేందుకు ప్రభుత్వం సమకూరుస్తున్న కాటమయ్య కిట్లను సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేలు నారాయణరెడ్డి, రాజేశ్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం కల్వకుర్తి ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కల్వకుర్తి, వెల్దండ మండలాలకు చెందిన 56 మంది గీత కార్మికులకు ప్రభుత్వం సమకూర్చిన కాటమయ్య రక్షకిట్లను ఎమ్మెల్యేలు నారాయణరెడ్డి, రాజేశ్‌రెడ్డిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

మండలంలోని 24 గ్రామాల చెందిన లబ్ధిదారులు, బాధితులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అలాగే గీత కార్మిక వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న గీత కార్మికులకు రక్షణ కవచాలాను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులందరికీ ఇండ్లు, రుణమాఫీ తదితర వాటిని మంజూరు చేస్తుందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, విండో చైర్మన్ రాంచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, సీఈవో ఆంజనేయులు పాల్గొన్నారు.

మహిళలు స్వయంశక్తితో ఎదగాలి

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 28: మహిళలు స్వయంశక్తితో ఎదగాలని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ ఆఫీస్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళాశక్తి శ్రీశక్తి క్యాంటిన్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, మహిళా సంఘాల నాయకులు, సెర్ప్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

పథకాల గురించి వివరిస్తున్న అధికారులు

తిమ్మాజిపేట, అక్టోబర్ 28 : మండలంలోని మారేపల్లిలో ఏపీజీవీబీ ఆవంచ బ్రాంచ్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్థిక అక్షరాస్యత, విజిలెన్స్ అవేర్నెస్ కార్యక్రమంపై అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న బ్యాంక్ మేనేజర్ సునీత్‌కుమార్, ఫీల్డ్ అధికారి అశోక్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ బ్యాంకు అందించే వివిధ రకాల సేవలను వివరించారు. బ్యాంకు ద్వారా మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, సామాజిక, ఆర్థికభద్రతా పథకాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు హరీష్, బ్యాంకు కౌన్సెలర్ సురేశ్‌రెడ్డి, బ్యాంకుమిత్ర మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

చారకొండ, అక్టోబర్ 28: రైతులు సాగు చేసిన వేరుశనగ పంటకు తెగుళ్ల ఆశించకుండా ముందస్తుగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏఈవో వంశీ రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని రామచంద్రపురంలో వేరుశనగ పంటను పరిశీలించి రైతులకు తెగుళ్ల నివారణపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ పంటలో కలుపు మందు పిచికారీ చేసినప్పుడు కచ్చితంగా పదునుగా ఉండాలని చెప్పారు. వేరుశనగ సాగు చేసిన 48 గంటలోపు పెండిమిథాలిన్ పిచికారీ చేస్తే కలుపు సమర్థవంతంగా నివారించవచ్చాన్నారు. నెల లోపు అధికంగా ఉంటే ప్రొఫాక్విసొఫాస్ మురియు ఇమజితాపైర్(శాకేడ్) పిచికారీ చేయాలని వివరించారు. ఆయన వెంట రైతులు పాల్గొన్నారు.

ఏఎన్ఎం, అకౌంటెంట్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 28 : జిల్లాలోని కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసేందుకు ఏఎన్ఎంలు, అకౌంటెంట్లు పోస్టులకు మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని డీఈవో గోవిందరాజులు ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం జిల్లాలో ఏఎన్ఎం 1, అకౌంటెంట్ 7 ఖాళీగా ఉన్నట్లు చెప్పారు. నాగర్‌కర్నూల్ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలతోపాటు అచ్చంపేట, కొల్లాపూర్, కోడేరు, పదర, బిజినేపల్లి, అమ్రాబాద్ కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న అకౌంటెంట్లు పోస్టులు, వంగూరు కేజీబీవీలో ఖాళీ ఉన్న ఏఎన్ఎం పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏఎన్ఎం పోస్టుకు దరఖాస్తు చేసుకునే వారు ఇంటర్మీడియట్‌తోపాటు ఏఎన్ఎం శిక్షణ పొందిన సర్టిఫికెట్ ఉండాలన్నారు. నాగర్‌కర్నూల్ విద్యాశాఖ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు ఫామ్‌ను డౌన్‌లోడ్ చేసుకొని పూర్తి చేసి అందజేయాలన్నారు.

అభివృద్ధి పనులు నాణ్యతగా చేపట్టాలి

- మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

సీసీరోడ్డు పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం

కల్వకుర్తి, అక్టోబర్ 28 : మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం పిలుపునిచ్చారు. 18, 22 వార్డులలో టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను సోమవారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్, మాజీచైర్మన్ శ్రీశైలం, వార్డు కౌన్సిలర్లు సైదులుగౌడ్, బోజిరెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, రమేశ్‌బాబు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

శివస్వాముల దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

కల్వకుర్తి, అక్టోబర్ 28 : కార్తీక మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో శివభక్తుల మండల దీక్ష పోస్టర్‌ను సోమవారం కల్వకుర్తి పట్టణంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం ఆవిష్కరించారు. నవంబర్ 2వ తేదీ నుంచి డిసెంబర్ 11వతేదీ వరకు శివ మండల దీక్షలు సాగుతాయని గురుస్వామి ఆనంద్‌గౌడ్ చెప్పారు. కార్యక్రమంలో గురుస్వామి ఆనంద్‌గౌడ్ రిషి, రాజు, సాయి పాల్గొన్నారు.

అచ్చంపేట పాలకేంద్రం చైర్మన్‌కు సన్మానం

అచ్చంపేట, అక్టోబర్ 28 : అచ్చంపేట పాలశీతలీకరణ కేంద్రం చైర్మన్‌గా ఎన్నికైన నర్సయ్యయాదవ్‌ను సోమవారం సన్మానం చేశారు. అచ్చంపేటలో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయంలో పూలమాలతో సత్కరించారు. నవంబర్ 2న చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు సంఘం అధ్యక్షుడు మహబూబ్‌అలీ తెలిపారు.

పాఠశా